క్లుప్తంగా

ఎన్నికల నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో లీలామాధవి

డక్కిలి : ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఎంపీడీవో లీలామాధవి తెలిపారు. ఆమె సోమవారం ఇందిరా క్రాంతి పథం సీసీలు, వీవోఏలతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ తోపాటు 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. ఆయా గ్రామాల వీవోఏలు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు, హోర్డింగులు, బ్యానర్లు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో ఏరియా కో ఆర్డినేటర్ ఆదినారాయణ, సీసీలు రమేష్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరి పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

దొరవారిసత్రం : నెలబల్లి గ్రామ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఎంఈవో కృష్ణయ్య తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు.

మొక్కల పెంపకం సామాజిక బాధ్యత

కోట : మండలంలోని సిద్ధవరం ప్రాథమిక పాఠశాలలో సోమవారం బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. బీటీఏ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం సామాజిక బాధ్యతన్నారు. పాఠశాలలోని ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటినట్లు తెలిపారు. తద్వారా పాఠశాలలో పచ్చదనంతో పాటు పిల్లలు చదువుకునేందుకు ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుందన్నారు.

ఓటర్లకు అవగాహన

పెళ్లకూరు : ఎన్నికల నిబంధనలు కచ్చితంగా పాటించాలని తహసీల్దార్ ప్రసాద్‌రావు తెలిపారు. ఆయన సోమవారం సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అవగాహన కల్పించారు. తాళ్వాయిపాడులో ర్యాలీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును వినియోగించుకోవడం బాధ్యతని గుర్తు చేశారు. ఇతరుల హక్కులకు భంగం కలిగించకుండా ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించడానికి సహకరించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో అన్నపూర్ణరావు, ఎస్‌ఐ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్, ఈవోపీఆర్‌డీ విజయలక్ష్మి, ఆర్‌ఐ సంతోషిణిబాయి పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

డక్కిలి : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీని ముమ్మరం చేశారు. డక్కిలి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం సభ్యులు జగదీష్ ఆధ్వర్యంలో సోమవారం వెంకటగిరి–రాపూరు జాతీయ రహదారిలోని లింగసముద్రం వద్ద కార్లు, లారీలు, ప్రయివేటు వాహనాలు, ద్విచక్ర వాహనాలను తనిఖీ చేశారు.

కారు సీజ్

గూడూరు రూరల్ : మండలంలోని చెన్నూరు, తిప్పవరప్పాడు ప్రాంతాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన కారును ఆదివారం రాత్రి రూరల్ పోలీసులు తనిఖీ చేశారు. కారులో మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి హైదరాబాద్‌కు చెందిన ధనుంజయ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసి కారులో ఉన్న 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

సంక్షేమ పాలనకు పట్టంకట్టండి



ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు

బాలాయపల్లి(డక్కిలి): ఎన్నికల్లో సంక్షేమ పాలనకు పట్టం కట్టాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం పిగిలిం గ్రామంలో ప్రచారం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమానికి పెద్ద పీట వేశారని తెలిపారు. ఆయన చేసిన మంచిని గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వెంకటగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, తిరుపతి జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రామతులసి పాల్గొన్నారు.

యదనపర్తి, చౌటపల్లిలో..



యదనపర్తిలో ఓట్లను అభ్యర్థిస్తున్న జెడ్పీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి

కలువాయి : కలువాయి మండలం యదనపర్తి, చౌటపల్లి గ్రామాల్లో సోమవారం జెడ్పీటీసీ బి అనీల్ కుమార్‌రెడ్డి ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీగా గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారుఉ. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, ఉపాధ్యక్షుడు పి.పెంచల నరసారెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంవి కృష్ణారెడ్డి, సర్పంచ్ రాధయ్యా, నాయకులు ప్రసాద్, ఖాదర్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పింఛను కోసం మళ్లీ తిప్పలేనా..?

టీడీపీ ప్రభుత్వంలో పింఛను కోసం తీవ్ర ఇబ్బందులు పడే వాళ్లమని, ఆ కష్టాలను బిడ్డ జగన్ తప్పించి ఇంటి వద్దనే పింఛను ఇచ్చాడని పలువురు వృద్ధులు, వికలాంగులు తెలిపారు. ప్రతినెలా ఒకటో తేదీన ప్రభుత్వ ఉద్యోగుల్లా పింఛను తీసుకుని మందులు, ఇతర ఖర్చులకు వినియోగించుకునే వారమని పేర్కొన్నారు. చంద్రబాబు పుణ్యమా అని ఇప్పుడు మళ్లీ సచివాలయాల వద్దకు వచ్చి పింఛను తీసుకోవాలని అనుకుంటేనే గుబులు కలుగుతోందని చెబుతున్నారు. పేదలపై చంద్రబాబుకు ఎప్పుడూ చిన్నచూపేనని, మా కడుపులు కొట్టడం ఎంతవరకు సబబని వారు ప్రశ్నిస్తున్నారు.

– తడ/నాయుడుపేట టౌన్/సూళ్లూరుపేట రూరల్

నేను నడవలేను.. పింఛను ఎలా తీసుకోవాలి



నేను నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాను. ఇన్నాళ్లు వలంటీర్ పిల్లోడు తెల్లారేసరికల్లా ఇంటికే వచ్చి పింఛను ఇచ్చేవాడు. నాకు ఇబ్బంది లేకుండా అవసరాలు గడిచి పోయేవి. ఇప్పుడు ఆఫీసుకు వెళ్లి పింఛును తీసుకోవాలని చెబుతున్నారు. నేను ఎలా వెళ్లాలి. ఇప్పుడు ఎవరి పనుల్లో వాళ్లు ఉన్నారు. నా పింఛను ఎలా తెచ్చుకోవాలో తెలియడం లేదు.

– ఏలంబాకం సుబ్బమ్మ, కాదలూరు

“



ఐదేళ్లు దిగులు లేకుండా ఉండె..

నేను వికలాంగుడిని. ఇంటి నుంచి కదలలేని స్థితి. నాకు ఈ ఐదు సంవత్సరాలు దిగులు లేకుండా పింఛనును వలంటీరు అబ్బాయి ఇంటికి తెచ్చి ఇచ్చాడు. ఇప్పుడు నేను ఈ ఎండలో బయటకు వెళ్లి పింఛను తెచ్చుకునేది ఎలాగో తెలియడం లేదు. నన్ను సచివాలయం వద్ద తీసుకువెళ్లే వారు ఎవరూ లేరు. ఈ నెల పింఛను ఎలా తీసుకోవాలో అర్థం కావడం లేదు.

– తుపాకుల చిన్నయ్య, కాదలూరు

ఈనెల నుంచి కష్టం తప్పదా మరి..



నాకు రెండు కళ్లు కనిపించవు. పింఛనుతోనే కాలం వెళ్లదీస్తున్నా. ఇప్పటి దాకా వలంటీర్ ప్రతినెలా ఒకటో తేదీన ఇంటికే వచ్చి పింఛను ఇచ్చేవారు. టీడీపీ వోళ్ల పుణ్యమా అని ఇప్పుడు ఆఫీసు వద్ద కాపలా కాయాలా. నాలాంటి వారి కడుపు కొట్టడమేందయ్యా చంద్రబాబు. మమ్మల్ని ఎందుకు బాధపెడతావు. నీకు మాలాంటి వాళ్ల ఉసురు తప్పక తగులుతుంది.

– కత్తిరి శ్రీనివాసులు, నాయుడుపేట టౌన్



నాలాంటి వాళ్లను ఇబ్బంది పెట్టడం తగదు

నేను దివ్యాంగుడిని. గతంలో 1వ తేదీన తెల్లవారుజామునే వలంటీర్ ఇంటికొచ్చిమరీ పింఛన్ ఇచ్చేవాడు. ఇప్పుడు 3వ తేదీన సచివాలయం వద్దకు వెళ్లి తీసుకోవాలని చెబుతున్నారు. మాలాంటి వాళ్లు ఎలా వెళ్లాలి. ఇది టీడీపీ వాళ్లకు న్యాయంగా ఉందా. చంద్రబాబునాయుడు పేదోళ్ల కడుపుమంట పెట్టుకోబాకు. అది నీకు తగులుతుంది జాగ్రత్త.

– పాట్లూరు కిరణ్, అర్మేనిపాడు, ఓజిలి మండలం

40 ఏళ్లుగా అన్నీ మంచం మీదనే



ప్రమాదంలో తీవ్రంగా గాయపడి 40 ఏళ్లుగా మంచానికి పరిమితమయ్యాను. ఈ ఐదేళ్లు గ్రామ వలంటీర్ ఇంటికి వచ్చి రూ.5 వేలు పింఛను ఇస్తున్నారు. ఇప్పుడు గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి తీసుకోవాలంటున్నారు. మంచం దిగి కాలు తీసి కాలు వేసే పరిస్థితి లేదు. పింఛన్ ఎలా తెచ్చుకోవాలి. వలంటీర్లు ఏం చేశారయ్యా. పది మందికి మంచే కదా చేస్తున్నారు.

– నేలవల్లి మునికృష్ణమనాయుడు, కొత్తపల్లి

వైఎస్సార్ సీపీ నేతకు నివాళి



రమణయ్యనాయుడు భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బాలాయపల్లి (డక్కిలి): మండలంలోని కయ్యూరు పంచాయతీ సుబ్రమణ్యం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నేత వల్లభనేని రమణయ్యనాయుడు సోమవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సోమవారం గ్రామానికి చేరుకున్నారు. రమణయ్య నాయుడి భౌతిక కాయంపై పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రమణయ్యనాయుడు అకాల మృతి వైఎస్సార్ సీపీకి తీరని లోటన్నారు. ఆయన పార్టీకి ఎంతో సేవ చేశారని తెలిపారు. బాలాయపల్లి ఎంపీపీ గూడూరు భాస్కర్‌రెడ్డి, వెంకటగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి రావిదేవికా చౌదరి, సొసైటీ అధ్యక్షుడు వేమూరు వెంకటరమణారెడ్డి, పి.రాంబాబు నాయుడు, కే రంగనాథం, రవీంద్రారెడ్డి, బీ వెంకట సుబ్బయ్య, రావి రమేష్ చౌదరి పాల్గొన్నారు.

గూడూరు అభివృద్ధి కోసం ఫ్యానును ఆదరించండి



ఓట్లను అభ్యర్థిస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి, నేతలు

గూడూరు రూరల్ : గూడూరు నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందేందుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి మేరిగ మురళీధర్‌ను గెలిపించాలని ఆయన తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి ఓటర్లను అభ్యర్థించారు. ఆయన సోమవారం గూడూరు మున్సిపాలిటీలోని 9వ వార్డు అంకమ్మ వీధి, మహాలక్ష్మమ్మవీధి, చాకలివీధిలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి వారు పొందిన లబ్ధిని, పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బూదూరు గురవయ్య, పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, 24 సొసైటీ అధ్యక్షుడు అట్ల శ్రీనివాసులురెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాళ్లూరు శ్రీనివాసులు, రాఘవరెడ్డి, అన్నం మురళి, గోపీయాదవ్, చంద్రమోహన్, వార్డు ఇన్‌చార్జి పెంచల్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, విజయ్, దయాకర్, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ హుండీ ఆదాయం రూ.14 లక్షలు

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని ముత్యాలమ్మ ఆలయంలో ఉన్న హుండీలో భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ.14,78,120 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. మంగళవారం నుంచి జాతర జరగనున్న నేపథ్యంలో సోమవారం హుండీలోని కానుకలను లెక్కించారు. ఈవో నవీన్‌కుమార్ మాట్లాడుతూ అమ్మవారికి భక్తులు సమర్పించే కానుకలను ప్రతి మూడు నెలలకు ఒకసారి లెక్కిస్తామన్నారు. జాతరకు ముందుగా హుండీలోని కానుకలను లెక్కించి బ్యాంకులో డిపాజిట్ చేస్తున్నట్లు తెలిపారు. దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ముత్యాలమ్మ జాతర

- భక్తులకు ఇబ్బంది లేకుండా వసతులు
- అన్ని ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు



ముత్యాలమ్మ పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

చిల్లకూరు : మండలంలోని తూర్పుకనుపూరులో మంగళవారం రాత్రి నుంచి ముత్యాలమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ జాతరకు మూడు రాష్ట్రాల నుంచి సుమారు 5 లక్షల మంది భక్తులు వస్తారు. ఈ క్రమంలో దేవదాయశాఖ అధికారులు అన్ని వసతులూ కల్పించారు. అసాంఘిక సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.

ఘటోత్సవంతో జాతర ప్రారంభం

జాతరలో భాగంగా ముందుగా ముత్యాలమ్మ ఆలయ అర్చకులు చాకిరి రమణయ్య ఇంటి నుంచి ఆదివారం అర్ధరాత్రి ఘటోత్సవం ప్రారంభించారు. పనిబాపల వారు కుండను నెత్తిన పెట్టుకుని కొమ వారిపాళెం, పోసిన వారిపాళెం, ఈదుల వారిపాళెంలో ఎంపిక చేసిన వారి ఇళ్లకు వెళ్లి చద్ది పోయించుకుంటారు. అనంతరం కనుపూరుకు వచ్చి చాకలి ఇంట ఘటం దింపి పోలేరమ్మ ప్రతిమను తయారు చేయించే ప్రక్రియను మొదలు పెడతారు. తర్వాత పొలి కార్యక్రమం పూర్తి చేసి గంగమిట్ట మీద కొలువు దీర్చే సరికే మంగళవారం అర్ధరాత్రి అవుతుంది. అప్పటి నుంచి జాతర ప్రారంభం అయినట్లు గణాచారి ప్రకటిస్తారు. ఇక భక్తుల తాకిడి మొదలు అవుతుంది.

భక్తులకు అన్ని ఏర్పాట్లు

నాలుగు రోజులు జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఈవో నవీన్‌కుమార్ తెలిపారు. ఎండలకు ఇబ్బంది పడకుండా చలువ పందిళ్లు వేశామని, మంచి నీటి సౌకర్యం కల్పించామని తెలిపారు. దాతల సహకారంతో వాటర్, మజ్జిగ, ప్యాకెట్లు పంపిణీ చేయడంతోపాటు చలివేంద్రాలు ప్రారంభించినట్లు చెప్పారు. కొంతమంది భక్తులు అమ్మవారి ప్రసాదంగా పొంగలి, పులిహోరా, దద్దోజనం అందజేస్తున్నారని వివరించారు. ముత్యాలమ్మగుడి నుంచి పోలేరమ్మ గుడి వరకు నిర్వహించే గురునాథస్వామి గ్రామోత్సవానికి చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.

పటిష్ట బందోబస్తు

జాతరలో అసాంఘిక ఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. తిరుపతి జిల్లాతో పాటు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 500 మంది పోలీసులను నియమించినట్లు గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. రూరల్ సీఐ వేణుగోపాల్‌రెడ్డి, చిల్లకూరు ఎస్‌ఐ అంజిరెడ్డి పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తారని పేర్కొన్నారు. రెండు ప్రాంతాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, అగ్నిమాక యంత్రం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. తప్పిపోయిన వారిని కుటుంబ సభ్యులకు అప్పగించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. చోరీలు జరగకుండా సీసీ కెమెరాలు పెట్టామన్నారు.

పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం తగదు

సూళ్లూరుపేట: సామాజిక పింఛన్ల పంపిణీని అడ్డుకోవడం టీడీపీ నాయకులకు తగదని వైఎస్సార్ సీపీ నేత ముమ్మడి సుబ్బరావుయాదవ్ తెలిపారు. ఆయన సోమవారం ఓజిలిలో విలేకరులతో మాట్లాడారు. వలంటీర్లు ప్రతి నెలా ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛను అందజేస్తున్నట్టు తెలిపారు. తద్వారా నడవలేని స్థితిలో ఉన్న వారికి ఎంతో ఉపశమనం కలిగేదని పేర్కొన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు నిమ్మగడ్డ రమేష్ ద్వారా వలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించినట్టు ఆరోపించారు. దీంతో పింఛన్ల పంపిణీకి వలంటీర్లను వినియోగించవద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించినట్టు తెలిపారు. వైఎస్సార్‌సీపీకి ప్రజల్లో ఆదరణ పెరగడంతోనే టీడీపీ కుట్రలు చేస్తోందని దుయ్యబట్టారు. ఎన్నికల్లో ప్రజలే టీడీపీకి బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

6 లోగా ధ్రువీకరణ పత్రాలివ్వాలి

చిల్లకూరు : చిల్లకూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 6వ తేదీలోగా ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ప్రిన్సిపాల్ మీరా సాహెబ్ కోరారు. కాల్ లెటర్లు పంపించామని, ఆయా విద్యార్థులు ఆదాయం, కులం, బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్, మూడు, నాలుగు తరగతుల టీసీ, నాలుగు ఫొటోలు అందజేయాలని సూచించారు. వివరాలకు 9441630392లో సంప్రదించాలన్నారు.

నిర్భయంగా ఓటు వేయండి

గూడూరు రూరల్ : ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని గూడూరు ఒకటి, రెండవ పట్టణ సీఐలు పాపారావు, రవికిరణ్ కోరారు. వారు సోమవారం కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేశామన్నారు.

జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం



రాపూరులో ప్రచారం చేస్తున్న పాపకన్ను దయాకర్‌రెడ్డి

రాపూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరో సారి సీఎంను చేసుకుందామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి కోరారు. ఆయన సోమవారం నాయకులతో కలిసి రాపూరులో ఇంటింటా ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. బత్తిన పట్టాభిరామిరెడ్డి, ఖాదర్‌బాషా, పిచ్చిరెడ్డి, వెంకటసుబ్బయ్య, రాఘవయ్య, రమణయ్య, మురళీమోహన్‌రెడ్డి, మోషి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జేసీఎస్ కన్వీనర్ దందోలు నారాయణ రెడ్డి సిద్ధవరంలో ప్రచారం చేశారు. మాజీ మండల కన్వీనర్ కలపాటి మధుసూదన్‌రెడ్డి, హరనాథ్‌రెడ్డి, రవికుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వరబాబు పాల్గొన్నారు.

ప్రజా సేవకులను మరోసారి గెలిపించండి

నాయుడుపేట టౌన్ : నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎంపీ గురుమూర్తిని ఎన్నికల్లో మరోసారి గెలిపించాలని వైఎస్సార్ సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు పాలేటి నాగార్జున కోరారు. ఆయన సోమవారం నాయుడుపేట మున్సిపాలిటీలోని భరత్ నగర్‌లో ఇంటింటా ప్రచారం చేశారు. సచివాలయ కన్వీనర్ మారంరెడ్డి ముత్యాల రెడ్డి, పోలింగ్ బూత్ ప్రెసిడెంట్ వేనాటి చంద్రమోహన్ రెడ్డి, కన్వీనర్లు షేక్ జలీల్, గృహ సారథి షేక్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

పేదలపై ఇంత కక్ష ఎందుకు బాబూ..?



మాట్లాడుతున్న రామ్‌కుమార్‌రెడ్డి, మురళీధర్

- వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి
- వాకాడులో పార్టీ కార్యకర్తల ఆత్మీయ సన్నాహక సభ

వాకాడు : మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పేదలకు ఇంటి వద్దే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దీన్ని ఓర్వలేక టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పేదలపై కక్ష పెంచుకున్నారని ఆరోపించారు. గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో సోమవారం వాకాడులో వైఎస్సార్‌సీపీ కార్యకర్తల ఆత్మీయ సన్నాహక సభ నిర్వహించారు. ఇందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలను ఏర్పాటుచేసినట్టు తెలిపారు. వలంటీర్ల ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటికే అందించారని గుర్తు చేశారు. అలాంటి సేవకులపై కక్షకట్టి నేడు అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతులకు సేవలు అందకుండా చేశారని ఆరోపించారు. ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరతాయన్న సామెతగా అవినీతిపరులంతా టీడీపీ కూటమిలో చేరుతున్నారని విమర్శించారు. అదే కోవకు చెందిన వ్యక్తే గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అని పేర్కొన్నారు. ప్రతి నాయకుడికీ, కార్యకర్తకూ అందుబాటులో ఉండి అండగా ఉంటానని రామ్‌కుమార్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ పేద ప్రజలను ఇబ్బంది పెట్టడమే ఎల్లో బ్యాచ్ ఎజెండాగా పెట్టుకుందన్నారు. పేదలంటే తొలి నుంచి చంద్రబాబుకు చులకనని పేర్కొన్నారు. ఎవరైనా దళితుడిగా పుట్టాలనుకుంటారా అని విమర్శించిన నీచమైన వ్యక్తి చంద్రబాబు అని మురళీధర్ మండిపడ్డారు. టిప్పర్ డ్రైవర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారంటూ చంద్రబాబు అవహేళన చేశారని ధ్వజమెత్తారు. ధనవంతులకు మాత్రమే రాజకీయ పదవులు ఉండాలా..? పేదలు ఉన్నత పదవులు అధిరోహించకూడదా బాబూ అని నిలదీశారు. వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఉన్నత పదవులు ఇస్తున్నట్టు గుర్తు చేశారు. కార్యక్రమంలో వాకాడు జెడ్పీటీసీ రౌతు రామకృష్ణ, ఏఎంసీ చైర్‌పర్సన్ వాకాటి నాగభూషణమ్మ, నాయకులు కొడవలూరు దామోదర్‌రెడ్డి, ఎస్ హిమకుమార్‌రెడ్డి, డి అజిత్‌రెడ్డి, డి భాస్కర్‌రెడ్డి, డి మధురెడ్డి, బి వెంకటరత్నం, ఎం కిరణ్‌రెడ్డి, సుధాకర్‌నాయుడు, ఎస్ మధురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా సిద్ధం సభ పనులు



నాయుడుపేటలో జరిగే మేమంతా సిద్ధం సభ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవయ్య తదితర నాయకులు

నాయుడుపేట టౌన్ : నాయుడుపేట పట్టణ సమీపంలోని నరసారెడ్డి కండ్రిగ వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభ ఏర్పాటు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. లక్షలాది మంది ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండడంతో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన సోమవారం పనులను పరిశీలించారు. 3వ తేదీ నాటికి పనులు పూర్తి చేయనున్నట్టు తెలిపారు. సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్ సైతం పనులను పర్యవేక్షిస్తున్నారు. అంతకుముందు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నాయుడుపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయకులతో సమీక్షించారు. సీఎం జగన్ ఈ నెల 4న నాయుడుపేటలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ మండల కన్వీనర్లు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, పాదర్తి హరినాథ్‌రెడ్డి, నాయకులు కలికి మాధవ రెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, కిషోర్ యాదవ్, చంద్రా రెడ్డి, నాగార్జున, ఎన్‌సీఆర్, భవాన్, ముస్లిం మైనారిటీ నాయకులు రహమతుల్లా, రఫీ తదితరులు పాల్గొన్నారు.



కామిరెడ్డి రాజారెడ్డికి కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే

కేఆర్‌ఆర్ యువసేన సేవలు అభినందనీయం

వైఎస్సార్ సీపీ నాయకుడు కామిరెడ్డి రాజారెడ్డి సారథ్యంలో కేఆర్‌ఆర్ యువసేన యువత చేస్తున్న సేవ కార్యక్రమాలు అభినందనీయమని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కితాబిచ్చారు. నాయుడుపేట పట్టణంలోని కేఆర్‌ఆర్ కార్యాలయంలో సోమవారం రాజారెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనకు ఎమ్మెల్యే కిలివేటి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన పార్టీ పట్టణ అధ్యక్షురాలు

వైఎస్సార్ సీపీ మహిళ పట్టణ అధ్యక్షురాలు వేలూరు శ్రీనివాసకన్మణి సోమవారం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆమెకు ఎమ్మెల్యే సూచించారు.

జనరంజక పాలనకు ఓటేద్దాం



కమ్మపల్లి గిరిజన కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

డక్కిలి : వైఎస్సార్ సీపీ పాలనలోనే అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని, మళ్లీ జనరంజక పాలనకే ఓటేద్దామని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు సోమవారం కమ్మపల్లి గిరిజన కాలనీ, దళితవాడలో ప్రచారం చేశారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. సచివాలయాలతో ప్రభుత్వ పాలనను ప్రజల వద్దకే చేర్చారని తెలిపారు. మంచిని గుర్తించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు ఎం నారాయణరెడ్డి, మాధవయ్య పాళెం సొసైటీ అధ్యక్షుడు ఎస్ వేణు, కే వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ కే కోటి, బండి రమేష్‌రెడ్డి, పులకంటి రామారావు, రమేష్ పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



రామాపురంలో ఓట్లను అభ్యర్థిస్తున్న నాయకులు

తడ: మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పార్టీ మండల అధ్యక్షుడు కె.ఆర్ముగం, ఎంపీపీ కె.రఘురెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ గండవరం సురేష్‌రెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ ఆర్‌కే సుందర్‌రెడ్డి సోమవారం ప్రచారం చేశారు. రామాపురం, పెరియవట్టు పంచాయతీల్లో ప్రతి గడపకూ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. చేసిన మంచిని గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు మురుగన్ రెడ్డి, వైస్ ఎంపీపీలు రమేష్, వెంకటేష్, సర్పంచులు చిన్నప్పన్, పరమశివంరెడ్డి, మునిరత్నంరెడ్డి, రమణయ్య, ఎంపీటీసీలు నదియా, మణి, సుధాకర్, నాయకులు తుమ్మిని కోదండం, ఉచ్చూరు మునుస్వామిరెడ్డి, శివకుమార్, సుబ్బారావు పాల్గొన్నారు.

టీడీపీ కుట్రలను గమనించాలని వినతి



ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

సైదాపురం: పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకునేందుకు టీడీపీ చేస్తున్న కుట్రలను గమనించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్‌యాదవ్ తెలిపారు. ఆయన సోమవారం తుమ్మలతలుపూరు పంచాయతీలో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా పేదలకు మంచి జరగరాదనే ఉద్దేశంతోనే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారని ఆరోపించారు. తద్వారా వృద్ధులు, వికలాంగులకు ఒకటో తేదీన పింఛన్ రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేస్తే మళ్లీ జన్మభూమి కమిటీలను తీసుకువస్తారని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శివకుమార్, వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్, రామ్‌గోపాల్‌రెడ్డి, వెంకటప్పనాయుడు, మాజీ సొసైటీ అధ్యక్షుడు కె మోహన్‌రావు, శ్రీహరి, నక్కా రమణయ్య, గిరినాయుడు, ఆదిశేషయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.